ప్రొద్దుటూరులో ఘనంగా దసర ఉత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో 134వ దసరా ఉత్సవాలు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు తెలిపారు. మంగళ వారం అమ్మవారి శాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ మాట్లాడు తూ 13వ తేది వరకు జరగనున్న ఉత్సవాలలో పాల కొట్లు బ్యాండ్ సెట్, కుత్బుల్లాపూర్ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు, అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఉత్సవాలలో చివరి రోజైన విజయదశమి పర్వదినం రోజున హర్యానా వారి భంభం భోలే, శక్తి స్వరూపం, కేరళ సింగారి మేళా తాళాలలచే అమ్మవారికి సెమీ దర్శనం బయలుదేరుతుం దని, ఏడవ తేది, 9వ తేది, 10వ తేదీలలో విశేష అభిషేకాలు, హెూమాలు, సుహాసిని పూజలు నిర్వహిస్తు న్నట్లు తెలియజేశారు. అనంతరం కడప జిల్లా కళా చారిత్రక సాంస్కృతిక వారసత్వ మాస పత్రిక మన చరిత్ర ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూ రు ఆర్యవైశ్య సభ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 2, అక్టోబరు 2024 — 8 పేజీలు

సంక్షేమం, అభివృద్ధికి...

ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్ : సమాజంలోని పేద, బలహీన వర్గాలు గౌరవ ప్రదమైన జీవితాన్ని పొందేందుకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అంద జేయడం జరుగుతోందని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పథకం కింద రాయచోటి పట్టణంలోని శ్రీ వీరభద్రస్వామి గుడి వెనుక 30వ వార్డులో సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల సొమ్మును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవ్వాతాతలు, వితంతువులు, వైకల్యం ఉన్న వారిని మంత్రివర్యులు ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను విచారిం చి పింఛన్ సొమ్మును అందజేశారు. నేరుగా తమ ఇంటి వద్దకే స్వయంగా మంత్రివర్యులు వచ్చి పింఛన్ అందజేయడంతో లబ్ధిదారులు ఉబ్బితబ్బివడంతో పాటు ప్రభుత్వం తమకు భరోసాగా నిలుస్తోందని, పింఛన్ సొమ్ముతో గౌరవప్రదమైన జీవితాన్ని పొందగలుగుతామని, ఇది మంచి ప్రభుత్వమని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ సమాజం లోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛను మొత్తాన్ని పెంచి -2లో

పకడ్బందీగా ఫ్రీహోల్డ్ భూముల పరిశీలన

రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర-రాయచోటి : ఫ్రీ హెూల్డ్ భూముల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖామంత్రి మంగళగిరిలోని సీసీఎల్ఏ ఆఫీసు నుండి ఫ్రీ హెూల్డ్ భూములపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, ఎడి సర్వే జయరాజ్, డిపిఓ ధనలక్ష్మి, కలెక్టరేట్ తాహాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఫ్రీ హెూల్డ్ భూముల రీ వెరిఫికేషన్ కు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశిం చారు. ఫ్రీ హెూల్డ్ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలిం చారు. ఇందులో ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండకూడదని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా ఉండాలన్నారు. మన ప్రభుత్వం వంద రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామన్నారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలన్నారు. అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (రెవిన్యూ) సిసోడియా మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించి పిజిఆర్ఎస్‌లో భూమి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా పిజిఆర్ ఎస్‌లో వచ్చిన ఆర్ఓఆర్, భూసేకరణ, సెక్షన్ 22ఏ, భూ ఆక్రమణ చట్టం, అసైన్మెంట్ భూముల ఫ్రీ హెూల్డ్ భూముల అంశాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పూర్తి నివేదికలతో పారదర్శకంగా దరఖాస్తులను నాణ్యతతో ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఫ్రీ హెూల్డ్ అయిన భూముల విస్తీర్ణం ఎంత, ఫ్రీ హెూల్డ్ తర్వాత అవి అమ్మారా, థర్డ్ పార్టీ తీసుకున్నారా, సదరు భూమి సాగులో ఉందా, అనుభవంలో ఎవరున్నారన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఫ్రీ హెూల్డ్ అయిన భూముల పరిశీలన వివరాలు, పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను రెవెన్యూ శాఖా మంత్రికి మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీకి వివరించారు.

సర్కారుతోపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు - 40 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు..
- క్షతగాత్రులను 108, ఆటోల్లో జిల్లా ఆసుపత్రికి తరలింపు - పలువురి పరిస్థితి ఆందోళనకరం..
- క్షతగాత్రులను పరామర్శించిన సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే, డిఎస్పీ -బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

విశాలాంధ్ర - మదనపల్లి : అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. 40మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివ రాల మేరకు.. మదనపల్లి టు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం ఉదయం రోజు మాదిరిగానే మదన పల్లి నుండి గుర్రంకొండ మీదుగా గాలివీడు వెళ్ళింది. అక్కడి -7లో

సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు

తాసిల్దార్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ అధికారులు, సమయపాలన పాటించకపోవడం గమనార్హం,అయితే ప్రతినిత్యం రద్దీగా తాసిల్దార్ కార్యాలయం భూ సమస్యలతో రైతులు కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన,పడిగాపులు గసిన సకాలంలో -7లో

ఓటు నమోదుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్ అధ్వర్యంలో రెవిన్యూ సిబ్బంది ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని ఫారం-6 అందజేశారు. ఫారం-6 పూర్తి చేసి విఆర్ఓ దగ్గర ఇవ్వాలన్నారు. ఓటు నమోదుకు అవకాశం ఇచ్చారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలనే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. భాస్కర్ రెడ్డి, లెక్చరర్ ఎస్. సుబ్రమణ్యంరాజు, విఆర్ఓ రాంబాబు, ఎలక్షన్ అపరేటర్ పెనుగొండ సుబ్బరాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ కు సన్మానం

విశాలాంధ్ర - రాజంపేట: మండల పరిధి లోని కొండ్లో ట్లోపల్లి ఎంపి యూపీ పాఠశాల నందు గత 4 సంవత్సరాలుగా పాఠశాల కమిటీ చైర్మన్‌గా విశేష సేవలందించిన చౌడవరం నరసింహను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ మాట్లాడుతూ పాఠశాల కమిటీ చైర్మన్ గా చౌడవరం నరసింహ పాఠశాలకు ఎన్నో విధాలుగా తన సహాయ సహకారాలు అందజేశార న్నారు. గత 2 సంవత్సరాలలో నాడు-నేడు కార్యక్రమాలలో ప్రతి పనినీ తన సొంతపనిగా భావించి చిత్తశుద్ధితో పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. అంతటి నిబద్ధత, వినయ విధేయతలు కలిగి చైర్మన్ గా అతను చేసిన కృషిని కొనియాడుతూ పాఠశాల యాజమాన్యం ఆయనను సన్మానించు కోవడం గర్వకారణంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘునాథ్, సుబ్బారెడ్డి, చాంద్ భాష, ప్రస్తుత పాఠశాల చైర్మన్ నరసింహులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన మనిషి స్వతహాగా తయారు చేయలేని వాటిల్లో రక్తం అతి ప్రధానమైనది జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రఫిక్ పాషా పేర్కొన్నా రు. మంగళవారం జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సంద ర్భంగా జమ్మలమడుగు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. శాంతి కళ మాట్లాడుతూ రక్తదానం చేయటం ఎంతో మంచిదని చెప్పారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్ రఫిక్ పాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కొరకు రక్తం దానం చేయటం వల్ల ప్రాణం కాపాడవచ్చు అని అన్నారు. డాక్టర్. శ్రీలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఐసీటీసీ కౌన్సిలర్ వి. ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసేటప్పుడు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని అన్నాడు. అలాగే అనేక మంది రక్తదాన శిబిరంలో పాల్గొని వారి యొక్క అమూల్యమైన రక్తాన్ని దానం చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ నెల్సన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది మరియు బైరెడ్డి భాస్కర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే మద్యం షాపులు పెంచడమా..?

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులు పెంచడం ద్వారా కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్న మవుతుందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సరోజనమ్మ కార్యదర్శి సుమిత్రమ్మ ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు గంగారాణిలు ఆరోపించారు. త్వరలో అమలులోకి రానున్న నూతన మద్యం పాలసీని సవరించాలని వారు డిమాండ్ చేశారు. రాయచోటి పట్టణంలోని గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. మద్యం షాపుల సంఖ్య, సమయం కుదిం చాలని కోరారు. మద్యపానం వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభి న్నమవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. మద్యాన్ని నిషేధించకపోగా మరింత ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా మద్యం దుకాణాలు పెంచ డం, 99 రూపాయలకే క్వార్టర్ సీసా అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించటం దారుణమని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న అఘాత్యా లకు మూల కారణమైన మద్యాన్ని నియంత్రిం చాల్సిన ప్ర భుత్వాలు ప్రధాన ఆదా య వనరుగా మార్చు కోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. కొత్త మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ అక్టోబరు 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా నిరసన చేశారు. రాష్ట్రంలో నిత్యవసర సరుకులు ఆకాశాన్ని నింపుతున్న వేళ వాటి ధరలు నియంత్రిం చకపోగా మద్యం ధరలను తగ్గించటం దేనికి సంకేతమో వివరించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. మద్యం విధానంపై ఎందుకు శ్వేతపత్రం విడుదల చేయలేదని ప్రశ్నించా రు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షు లు గంగా రాణి, మహిళా సమాఖ్య సుభాషిని, వనిత, కృష్ణవేణి, లక్ష్మీదేవి, శంకరమ్మ, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: స్వర్ణాంధ్ర సాధన 2047 డిబేట్ విభాగంలో జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో సంబేపల్లి ఆదర్శ పాఠశాల కు చెందిన ఎస్ యశ్వంత్ రెడ్డి డి మంజుల విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 30 తేదీన జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికిఎంపిక అయినట్లు తెలిపారు. సెప్టెంబర్ 30 సోమవారంజిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నట్టు తెలిపారు. మండల స్థాయిలో జరిగిన చెక్కుబుకి టాలెంట్ టెస్టులో ఆదర్శ పాఠశాలకు చెందిన ఎస్. ఆఫ్నాన్, ఎన్. యశ్వంత్ రెడ్డి, ఎం. సంజన మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయికి ఎంపిక అయి నట్టు తెలిపారు. విశేష ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యా యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజ మాన్య కమిటీ చైర్మన్ రెడ్డి మోహన్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

...ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారు మొదలైన వారి కష్టాలను తీర్చడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రభుత్వం అందజేస్తోం దన్నారు. ఈ బృహత్తర కార్యక్రమ లక్ష్యాన్ని సాధించేం దుకు ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఏప్రిల్ 2024 నుంచి అమలు చేస్తున్నామ న్నారు. అలాగే దివ్యాంగులకు రూ.6 వేలకు కు పెంచారని, పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ 15 వేలు పింఛను, కిడ్నీ తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు పింఛను ప్రభుత్వం అందజేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, వార్డ్ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య యూనివర్సిటీలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేట నందు మంగళ వారం జాతిపిత భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టిన మహోన్నతి వ్యక్తి. మహాత్మగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. మహాత్ముడు ఇచ్చిన జీవన సూత్రాలు, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. అలాంటి వ్యక్తిని స్మరించుకుంటూ టచ్ స్టోన్ విభాగం వారు యూనివర్సిటీ విద్యార్థులకు మహాత్ముని జీవన విధానం మరియు గొప్ప ఆలోచ నలు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహిం చారు. ఈ పోటీలలో పి వెంకట దీప్తి, తృతీయ సంవత్సరం సివిఎస్ఈ, మొదటి బహుమతి కైవసం చేసుకోగా, ఐ. మధు వాని, ఎంసీఏ మొదటి సంవత్సరం ద్వితీయ బహుమతి మరియు ఆర్ సాజియా సివిఎస్ఈ (ఏఐఎంఎల్) మొదటి సంవత్సరం తృతీయ బహుమతిని గెలుపొందారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ మహాత్మగాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని వారు తన జీవితాన్ని జాతికి అంకితం చేశారని కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ మాట్లాడుతూ గాంధీజీ అహింస అనే మార్గాన్ని బలమైన ఆయుధంగా చేసు కొని బ్రిటీష్ వారిని భారతదేశం నుంచి వెళ్లగొట్టార న్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, హెచ్అండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ కో-ఆర్డినేటర్ పీ విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంజీవరాయునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయానికి ఎదురుగా ఉన్న సంజీవ రాయనికి టీటీడీ అధికారులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు స్వామివారికి పట్టు వస్త్రాలు గజమాలను సమర్పించారు. వేదమంత్రాల మధ్యపూజలు నిర్వహించారు. స్వామివారిని శోభయమానంగా అలంకరించారు. దర్శనార్థం భక్తులను అనుమతించితీర్థ ప్రసాద విచారణ గావించారు.

రామలింగారెడ్డికి తులసిరెడ్డి నివాళులు

విశాలాంధ్ర- వేంపల్లి: చక్రాయపేట మండలం, చిలేకాం పల్లి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు దేశాయ్ రామలింగా రెడ్డి మంగళవారం అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. రామాలింగా రెడ్డి సౌమ్యుడు, మాట మీద నిలబడే నాయకుడు , గొప్ప రాజకీయ నాయకుడు అని తులసి రెడ్డి కొనియాడారు. రామలింగా రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపారు. మృతుని కుమారుడు దేశాయ్ విద్యాసాగర్ రెడ్డి ని ధైర్యం గా ఉండాలని సూచించారు. నివాళులు అర్పించిన వారిలో ఓబుళరెడ్డి రాజశేఖర రెడ్డి, డీ. వి సుబ్బారెడ్డి, షబ్బీర్, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

వాహనాల పట్ల జాగ్రత్తలు

పట్టణ సీఐ నరేష్‌బాబు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల అర్బన్ పోలీసుస్టేషన్ పరిధి లోని ద్విచక్ర వాహన దారులు తమ వాహనాల పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటి చోరీలను నివారించాలని పట్టణ సీఐ నరేష్‌బాబు సూచించారు. ఇటీవలి కాలంలో సులభ మార్గాల్లో డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యం, చెడు వ్యసనాలకు బానిసలైన కొంతమంది ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్నారని ఆయన వివరించారు. యజమానులు తమ వాహనాలను ఇళ్ల వద్ద రాత్రి సమయాల్లో ఆరుబయట కాకుండా ప్రహరీలోపల ఉంచుకోవడంతో పాటు బయ టి గేట్లకు తాళాలు తప్పనిసరిగా వేసుకోవాల న్నారు. అలాగే ప్రహరీ లేని వారు ఆరుబయ ట వాహనాలను ఉంచాల్సి వస్తే వాటికి ఫ్రెంట్ వీల్ లాక్ విధానాన్ని పాటించాలన్నా రు. సదరు లాక్‌లు మోటారు సైకిళ్ల స్పేర్‌పార్ట్స్ విక్రయదుకాణాలతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా పొందవచ్చునని సీఐ వివరించారు. తద్వారా ద్విచక్రవాహనాల చోరీలు తగ్గుముఖం పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు చెకుముకి

విశాలాంధ్ర - రాజంపేట: మండల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ ను గుర్తించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకు ముకి పోటీలను మంగళవారం పట్టణ కేంద్రం లోని నూనె వారి పల్లి రోడ్డులో ఉన్న టువంటి శ్రీ షిరిడి సాయి రెయిన్బో హైస్కూల్ లో కరస్పాండెంట్ గురజాల రెడ్డయ్య ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్బూరి ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 25వ తేదీన పాఠశాల స్థాయిలో జరిగిన పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి మండల స్థాయి పరీక్షను నిర్వహించారు. ఈ పోటీలలో శ్రీ సాయి విద్యాలయ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా అక్షర హై స్కూల్, శ్రీ షిరిడి సాయి రెయిన్బో స్కూల్ విద్యార్థులు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్‌లో పోటీ పరీలపై భయం ఉండదని తెలిపారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు నందకిషోర్ గౌడ్, పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ముందస్తు దసరా సంబరాలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయ చోటి పట్టణం బోస్నగర్లో గల నారాయణ పాఠశాలలో మంగళ వారం ముందస్తు దసరా వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఏజీఎం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ దుర్గా మాతను అలంక రించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ వాంచా మన్నారు. అలాగే దసరా పండుగ విశిష్టతను గురించి వి ద్యార్థులకు వివరించారు. అనం తరం పాఠశాల ప్రిన్సిపల్ ఖాదర్వలి మాట్లాడు తూ ప్రతి పండుగను ఇక్కడ పాఠశాలలో ముందస్తు వేడుకలుగా మనం జరుపుకోవడం వలన విద్యార్థులలో అన్ని మతాల గురించి ఎ అవగాహన వస్తుందన్నారు. ఫలితంగా అన్ని మతాల వారిని సమా నంగా చూడటం పాఠశాల విద్య నుండే నేర్పించడం నారాయణ పాఠశాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ యువరాజ్, సుగుణవేణి, నందిని, ఏఓ నరసిం హులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి శాఖాహారమే ఉత్తమం: జెవివి

విశాలాంధ్ర -పులివెందుల: సంపూర్ణ ఆరోగ్యానికి శాఖారమే ఉత్తమమని జనవిజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా పేర్కొన్నారు. ప్రపంచ శాఖాహార దినోత్సవం పురస్కరిం చుకొని ఆయన మాట్లాడుతూ మంచి ఆహార అలవాట్లను తెలియజేయడం కోసం ఏటా అక్టోబరు ఒకటో తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపు కుంటున్నారన్నారు. శాఖాహారం వల్ల కలిగే ప్రయోజనాలను మానవజాతికి తెలియజేసి, ఈ ఆహారం జీవన విధానాన్ని ఏ విధంగా మెరుగు పరుస్తుందో వివరిస్తూ ప్రోత్సహించడం శాఖాహార దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేయ దం ముఖ్య ఉద్దేశమన్నారు. 1977లో తొలుత వెజిటేరియన్ డే ప్రకటించారన్నారు. 1974లో నార్త్ అమెరికనల్ వెజిటేరియన్ సొసైటీ ఏర్పాటు చేశారన్నారు. దీని ఏర్పాటుకు రెండు ఉద్దేశాలు న్నాయన్నారు. సొసైటీ సభ్యులకు మద్దతుగా నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం, సంబంధిత గ్రూపులుశాఖా హారులకు మద్దతునివ్వడం ఒక భాగమన్నారు. అక్టోబరు ఒకటో తేదీన అధికారికంగా ఈ వేడుక జరుపుకోవాలని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. సులువుగా జీర్ణమయ్యే ఆహారం బార్లి వంటివి అనేకం ఉన్నాయన్నారు. గోదుమతో పోల్చితే బార్లి శరీరంలో పేరుకుపోయిన నీటిని బయటికి పంపిస్తుందన్నారు. ఆకుకూరలు, కాయకూరలు, గింజలు, పప్పులు ఆరోగ్యానికి ఎంట మంచి దన్నారు. మాంసాహారం ఎన్నో జీర్ణకోశ వ్యాధులకు కారణమవు ఉందని సనావుల్లా వెల్లడించారు. అలాగే శాఖాహారం జీర్ణకోశ వ్యాధులను నయంచేస్తుందని తెలిపారు.

రాయితీ శనగ విత్తన ధరలు ఖరారు

- క్వింటా పూర్తి ఖరీదు రూ.9400
- 25 శాతం రాయితీతో క్వింటా రూ.7050గా నిర్ణయం
- పంపిణీకి చర్యలు : ఏఓ శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రబీ సీజన్‌లో రాయితీపై రైతులకు పంపిణీ చేసే శనగ విత్తనాల ధరలను ఖరారు చేస్తూ వ్యవసాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. శనగలు (జేజీ-11 రకం) క్వింటా పూర్తి ఖరీదు రూ.9400లు కాగా 25శాతం రాయితీతో క్వింటా రూ.7050గా ధర నిర్ణయించింది. కాగా బహిరంగ మార్కెట్‌లో శనగలు క్వింటా రూ.6700 నుంచి రూ.7200 వరకు ఉందని రైతులు పేర్కొంటున్నారు. అధిక ధరలకు సరఫరాదారుల నుంచి శనగలు కొనుగోలు చేసి రాయితీపై ఇవ్వడం ద్వారా కర్షకులకు పెద్దగా ప్రయోజనం ఉండదని రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఎర్రగుంట్ల మండలానికి సంబంధించి 4500 క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని మండల వ్యవసా యశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదించిన విషయం విదితమే.

పంపిణీకి చర్యలు -ఏఓ శ్రీకాంత్‌రెడ్డి: ప్రభుత్వం ఉన్నతస్థాయిలో రాయితీ విత్తన శనగల ధర నిర్ణయించిన నేపథ్యంలో వాటి పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు మరో నాలుగు రోజుల్లో విత్తన శనగల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని ఏఓ వివరించారు.

ఇంటి ఆవరణలో చెట్టును నాటాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో లేదా ఉద్యోగం చేసే చోటైన కచ్చితంగా ఒక చెట్టును నాటాలని జమ్మల మడుగు ఆర్టీసీ డిపో మేనేజర్ పి.వి ప్రవీణ్ పేర్కొ న్నారు. మంగళవారం స్వచ్ఛత సేవ పక్షోత్సవాలలో భాగంగా జమ్మలమడుగు ఏపీఎస్ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డిపో మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు చెట్లు నాటే కార్యక్ర మం లో భాగస్వా ములం కావాలన్నారు. ఆర్టీసీ గ్యారేజ్ నందు 100 చెట్లను నాటేమ న్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ పెద్ది రాజు, కంబగిరి స్వామి, పి. సుధాకర్, పి.బ్రహ్మం ,కే.శివుడు, ఎస్ఎం.వలి డిపో, పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌కి మూలం స్వచ్ఛత

విశాలాంధ్ర-వేంపల్లి: " స్వచ్ఛత హి సేవ " కార్యక్రమంలో భాగంగా స్థానిక వైయస్సార్ వివేకా నంద ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఎన్ఎస్ఎస్ యూని ట్ ఆధ్వర్యంలో "స్వభావ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత " జరిగిన సేవా కార్యక్రమాలు ఘనంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు .ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేంపల్లె మండల ఎంపీడీ వో సంపతి దివిజా మాట్లాడుతూ అభివృద్ధి చెందిన ఏ దేశమైన వ్యక్తిగత , కుటుంబ , సమాజ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు , మన ప్రధానమంత్రి గారు 2014లో ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క లక్ష్యాలను సాధించుటలో , వంతు పాత్ర గుర్తెరిగి ముందుకు సాగాలని , ప్రతి రంగంలో సుస్థిరతను సాధించాలని వాలంటీర్లకు , విద్యార్థులకు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థుల అవగాహన కొరకై స్వచ్ఛత హి సేవ కార్యక్రమం మీద క్విజ్ పోటీలను నిర్వహిం చడం జరిగినది.స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలలో ప్రతిభావంతులైన వాలంటీర్లను గుర్తించి బహుమతులు ప్రధానం చేయడం జరిగి నది.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ్వరమ్మ వందన సమర్పణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి ,డాక్టర్ నాగలక్ష్మి దేవి,డాక్టర్ ,సుధాకర్ ,అరవింద్ , బాల్కొండ గంగాధర్ ,మాధవరావు ,పిడి తేజేంద్ర మరియు విద్యార్థులు పాల్గొని జాతీయ గీతం తో కార్యక్రమాన్ని ముగించారు.

సుప్రీమ్‌కోర్టు వ్యాఖ్యలు ప్రశంసనీయం: ఆప్

విశాలాంధ్ర-వేంపల్లి: తిరుమల ప్రసాదం లడ్డు పై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలు ప్రశంసనీయమని ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా జిల్లా ఉపాధ్యక్షుడు దాదా పీర్ పేర్కొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ శ్రీవారి లడ్డు కల్తీ పై గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే కాకుండా జాతీయ వ్యాప్తంగా మీడియాలో ప్రచారం అవుతున్న అంశం తెలిసిందేన్నారు. శ్రీవారి ప్రసాదం లడ్డుపై వివాదం చర్చకు రావడం బాధాకరమన్నారు ప్రభుత్వం నడుపుతున్న టిడిపి జనసేన బిజెపి మనది మంచి ప్రభుత్వమని చెప్పుకునే కూటమిపాలకులు అధికారంలో ఉండి కూడా లడ్డు కల్తీ జరిగిందా లేదా అని ఎందుకు నిర్ధారిం చడంలో వెనకబడ్డారు అంటూ అధికార కూటమి నాయకులను ప్రభుత్వాన్ని రహమతుల్లా ప్రశ్నిస్తున్నా మన్నారు. ఇదే సాకుగా తీసుకొని కొన్ని గుర్తింపు లేని సోషల్ మీడియాలో లడ్డు అంశాన్ని కులాలకు మతాలకు వర్గాలకు ఆపా దించే దిశగా సామాన్య ప్రజల ముందు మైకులు పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే దిశగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు ఇటువంటి చర్యలకు పునరావతంకాకుండా కఠిన చర్యలు తీకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో ఆప్ మండల సభ్యులు పీరు బాషా. అహమద్.తదితరులు పాల్గొన్నారు.

4న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఈ నెల 4వ తేదీ శుక్రవారం మండల పరిషత్ సర్వ సభ్య సమా వేశం ఎంపీపీ మూలె లక్ష్మీ దేవి అధ్యక్షతన జరుగ నుందని ఎంపీడీఓ రంతుల్లయ్య తెలిపా రు. ఈ సమావేశం లో 16 అంశాలపై తీర్మానాలు ఉంటాయని ఆయన వివరిం చారు. సమావే శానికి ఆయా ప్రభుత్వ శాఖల క్రింది స్థాయి సిబ్బంది కాకుండా అధికారులు మాత్రమే హాజరుకావా లని ఎంపీపీ సూచించిన విషయాన్ని ఎంపీడీవో గుర్తుచేస్తూ ఆ మేరకు అధికారులు రావాలన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి లోని చిలమకూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో గల జూనియర్ కళాశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాలకు చెంది న 35 మంది విద్యార్థులకు దుస్తులు అంద జేసిన చంద్రశేఖర్‌రెడ్డికి అధ్యాపక బృందం సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు సావిత్రి, చంద్రశేఖర్, సూర్యనారా యణరెడ్డి, రామాంజ నేయులు, విమల కుమారి,డేవిడ్‌రాజు, చాంద్‌బాష పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు షేక్ జీలాని, పల్లా రమాదేవిలు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, సురేష్ నాయుడు, ఈవి సుధాకర్ రెడ్డి, ముక్తియార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు, ప్రజా మన్ననలు పొందుతున్న పాలనకు మెచ్చి వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. 14వ వార్డు కౌన్సిలర్ జీలాని బాష, 38వ వార్డు కౌన్సిలర్ పల్లా రమాదేవిలకు తెలుగుదేశం పార్టీలోకి కండువా వేసి సాదారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల వెంకటేశ్వర్లు, వెంకటకొండయ్య, బద్వేలు శ్రీనివాసులు రెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

విందులో పాల్గొన్న మంత్రి సత్యకుమార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక నారాయణ వనం నందు ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రటరీ అరకటవేముల హరి నారాయణ నివాసా నికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ అరకట వేముల హరినారాయణ మాట్లాడుతూ మా నివాసానికి ఎన్నిసార్లు వచ్చినప్పటికీ ఈ సారి రాజకీయ ప్రస్థానంలో ఒక చిరస్థాయి ముద్రను ఏర్పరచి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా మా ఇంట్లో మొదటి సారి అడుగుపెట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ కోనేటి కృష్ణ ప్రదీప్‌రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో-కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, బీజేవైఎం జిల్లా సెక్రటరీ పృథ్వీ నారాయణతో పాటు పలువురు బిజెపి నాయకులు ఈ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి శంకు చక్రాలతో కూడిన నామాలను మంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు.

ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం లోని పేద, బడుగు బల హీన వర్గాల వారికి మంగళవారం ఉదయాన్నే ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఫించన్లు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఫించన్ మొత్తాన్ని పెంచి ఫించన్ దారులకు అండగా నిలిచార న్నారు. తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, తనయులు విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి,కూటమి నాయకులు సీని యర్ నాయకులు మాజీ ఎంపిటిసి బత్తిన ఆనంద్ యాద వ్, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, సయ్యద్ లాల్ భాష, పంచాయితీ సెక్రటరీ దొరబాబు, ఎనర్జీ అసిస్టెంట్ జయకృష్ణ, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లికా ర్జున రెడ్డి, మహేంద్ర రెడ్డి, ఎఎన్ఎం సుధామణి,జి మణిదీప్తికుమార్, పోతురాజు సుమన్, పెనగలూరు మండలంలోని కంబాలకుంట మదన్ , నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఫించన్లు పంపిణీ చేసి ఫించన్ దారులలో సంతోషాన్ని నింపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: అతికారి కృష్ణ

విశాలాంధ్ర-సిద్దవటం : కడప చెన్నై రహదారి రోడ్డు మార్గాన రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటన సందర్భంగా రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ వెళ్తున్న విషయాని గమనించిన ఒంటిమిట్ట, సిద్దవటం మండల పలు గ్రామాల ప్రజలు ఆయనను కలిసి పలు సమస్యలు వివరించారు. వివరాల్లోకెళితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూతనంగా ఏర్పాటైన రేషన్ డీలర్ షాపుల విషయంలో అన్యాయం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేత కృష్ణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని కొన్ని ప్రాంతాలలో నిజమైన కూటమి అభ్యర్థులకు అన్యాయం జరిగినట్లు నా దృష్టికి వచ్చాయని ఎవరు ఆందోళన చెందవద్దని రేషన్ డీలర్ షాపుల విషయంలో తప్పకుండా నిజమైన వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి

రాయచోటి కలెక్టర్ కార్యాలయం ఎదుట విశాఖ ఉక్కు రక్షణ కోసం రిలే దీక్షలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కి సొంత గనులు కేటాయించాలని సెయిల్ లో కలపాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షలను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు ప్రారంభించడం జరిగింది. ఈ రిలే దీక్షలను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు సిఐటియు జిల్లా కార్యదర్శి రామానుజులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల వెంకటేష్ మాట్లాడుతూ 32 మంది విద్యార్థుల త్యాగాల ఫలితంగా, వందలాదిమంది వామపక్ష ఎమ్మెల్యేల రాజీనామాలతో, వేలాదిమంది రైతుల యొక్క త్యాగాలతో నిర్మించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒకవైపు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తామని చెబుతూనే స్వరములో మార్పు చేసి నష్టాలు వస్తే ఎన్ని రోజులని భరిస్తారు అని మాట మార్చడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సెయిల్ లో కలుపుతామని ప్రకటన చేస్తూనే రాత్రికి రాత్రి 4000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కి సొంత గనులు కేటాయించి, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తే ప్రజాగ్రహానికి లోన్ కావాల్సి వస్తుందని హెచ్చరించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం విధానానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించి ప్రజా ఉద్యమాలలో పాల్గొని విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కలిసి రావాలని వారన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నరు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్ , మాధవ్ కుమార్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఐసా జిల్లా కార్యదర్శి లవ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, సాయి కార్యదర్శి చందు, గురునాథ్, సతీష్ , పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ ఏ ఐ ఎస్ ఏ జిల్లా నాయకులు హరినాథ్ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరును ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-సంబేపల్లి : సంబేపల్లి మండలం రెడ్డివారి పల్లి గ్రామం సీఎం కొత్తపల్లిలో మంగళవారం త్రాగునీటి బోరును రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభిం చారు. సీఎం కొత్తపల్లిలో త్రాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోంది. అంతకుముందు వర్షాలు పడనప్పటి నుంచి నీటి సరఫరా జరుగుతోంది. ఆ గ్రామంలో ఎలాంటి నీటి వనరులు లేవు. గతంలో ఉన్న బోరు ఎండిపోవడం జరిగింది. త్రాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సీఎం కొత్తపల్లిలో త్రాగునీటి బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో మంత్రిగారు స్వయంగా చొరవ తీసుకొని నూతన బోరు వేయించడం జరిగింది. సదరు బోరును మంగళవారం అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. తమ గ్రామ నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి ఈ సందర్భంగా గ్రామస్తులు తమ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఇంచార్జ్ ఈఓపిఆర్డి సునీల్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ, మండల నాయకులు నర్సారెడ్డి, నాగేశ్వర్ నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఇంట్లో వంటగదిలో దొరికే పదార్థాలు ఔషధ మొక్కలు ఉపయోగాలు గురించి ప్రాజెక్టులపై పోటీ పరీక్షలు నిర్వహిం చారు. ఈ ప్రాజెక్టులో సీనియర్ విభాగంలో అమరేంద్రబాబు తాజ్వలి ఫరీద్ భాష జూనియర్ విభాగంలో మౌలాలి అర్షద్ భరత్ చక్రిలు విజేతలుగా నిలిచారు. ఈ విజేతలకు ఏకలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు వరలక్ష్మి సుజాత అంజనేయ నాయక్ ధనలక్ష్మి నారాయణ నాయక్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి శాస్త్రీయదృక్పథాన్ని అలవరచుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: ప్రతి విద్యార్థి మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్‌ను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచు కోవాలని ప్రధానోపాధ్యాయుడు సాతుపాటి ప్రసాద్ అన్నారు. జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఎగువలింగాల జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో లింగాల హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, పెద్ద కుడాల హైస్కూల్ విద్యార్థులు రెండవ స్థానం, పార్నపల్లి హైస్కూల్ విద్యార్థులు మూడవ స్థానం సాధించడం జరిగింది. విజేతలకు హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్ ఇతర ఉపాధ్యా యులు మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్, మెమెంటోలు అందిం చారు. మండల స్థాయి విజేతలు అక్టోబర్ 27న జరిగే జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు అర్హత సాధించి నట్లు, ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, ఉపాధ్యాయునికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ రఘు నాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా ప్రసాద్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలు , అంధవిశ్వాసాలను నమ్మకుండా, ప్రతివ్యక్తి, సైన్స్ ను నమ్మాలని , ప్రతి విద్యార్థి సర్ సివి రామన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తల ను స్ఫూర్తిగా తీసుకొని, ఉన్నతస్థాయికి ఎదగాలని, భారతదేశాన్ని శాస్త్రసాంకేతిక రంగాలలో ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిలో నిలపాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులలో సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దకూడాల వ్యాయామ ఉపాధ్యాయులు దేవుడు, పార్నపల్లె ఉపాధ్యాయు లు ఓబుల రెడ్డి , లింగాల ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, రమేష్ రెడ్డి,రఘునాథరెడ్డి, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

కామసముద్రంలో ముందస్తు దసరా వేడుకలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం కామసముద్రం ప్రాథమికోన్నత పాఠశాల లో మంగళవారం ముందస్తు దసరా వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దసరా పండుగ విశిష్టత, అమ్మ వారి పది అలంకారాలు, జమ్మి చెట్టు పూ జ, రావణ దహనం కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. కార్యక్రమానికి సమీప గ్రామసు లైన అంకేవానిపల్లె ఉపాధ్యాయులు ఇంటి ఓబయపల్లె ఉపాధ్యాయుడు గ్రామ స్తులు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రాష్ట్ర స్థాయి అనస్తీసియా సదస్సులో పీజీ విద్యార్థులు

విశాలాంధ్ర -కడప : కడప నగర శివారులోని ప్రభుత్వ వైద్య కళాశాల రిమ్స్ అనస్థీషియా విభాగం పీజీ వైద్య విద్యార్థులు రాష్ట్ర స్థాయి అనస్తీసియా సదస్సులో పాల్గొన్నారు. వారు ఉత్తమ పేపర్ అవార్డు పొందారు.వారిని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ వారి ఛాంబర్ నందు అభినందించారు. సెప్టెంబరు 27 నుండి సెప్టెంబరు 30వ తేదీ వరకు తిరుపతిలో రాష్ట్ర స్థాయి అనస్థీషియా సదస్సును నిర్వ హించారు. ఈ సదస్సులో 1250 మంది అనస్థీషియా నిపుణులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల నుండి 50 వైద్య కళాశాలల నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. డాక్టర్ వీరమల్ల పూజ, డాక్టర్ కందాల శ్రీకావ్య, డాక్టర్ అన్నామలై రామమూర్తి, డాక్టర్ ఎం సంధ్యా రాణి, డాక్టర్ శ్రీలేఖ, డాక్టర్ ఔబ్రి, డాక్టర్ సందీప్ ఉత్తమ పేపర్ అవార్డులు పొందారు. ప్రిన్సిపల్ డా. సురేఖ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి అవార్డు విజేతలందరికీ అభినందనలు తెలిపారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-మదనపల్లె : అంగళ్ళులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూ టర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగము లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కే. గిరిధర్ కు తమిళనాడు లోని అన్నామలై యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి పీహెచ్‌డీ పట్టా లభించింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఎనాలిసిస్ అఫ్ ఇంప్రూవ్డ్ మోడల్స్ ఫర్ ఎనర్జీ ఎఫిషియంట్ రౌటింగ్ ఇన్ వానెట్ యూసింగ్ హైబ్రిడ్ మేటాహేరిస్టిక్ ఆప్టిమైజ షన్ అల్గోరిథమ్స్ పై అక్కడే పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్ను అనంత్ .సి పర్యవేక్షణలో చేసిన పరిశోధన ను గాను డాక్టరేట్‌ను అందించినట్లు ఆయ న అన్నారు. కే. గిరిధర్ ను కరెస్పాం డం ట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సి పాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధి పతి డాక్టర్ దినేష్ అభినందనలు తెలియజేసారు.

సక్షం ద్వారా మూడు అంగన్వాడి కేంద్రాల ఎంపిక

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని మూడు అంగ న్వాడి కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం గుర్తింపుతో సక్షం ద్వారా మూడు అంగన్వాడి కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం గుర్తింపుతో అంగ న్వాడి కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులతో మౌలిక సదుపా యాలు కల్పించడం జరుగుతుందని అంగ న్వాడి సూపర్వైజర్ ప్రత్యూష పేర్కొన్నారు. అందులో భాగంగానే గత వారం నుండి అంగన్వాడి కేంద్రాలలో ప్రతిరోజు కార్యక్రమాలు చేపట్టి మహిళలకు ప్రత్యేకంగా ముగ్గులు పోటీలు పోషకాహారం, కిశోరి, పోషకాహారం కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని మండలంలో మూడు అంగన్వాడి కేంద్రాలను కేంద్రం గుర్తిం చడం జరిగిందని అందులో భాగంగానే పలుగురాళ్లపల్లె, బొగ్గులవారిపల్లె, బ్రహ్మంగారి మఠంలో నరసన్న పల్లె హెచ్ డబ్ల్యు, అంగన్వాడి కేంద్రాలలో గుర్తించడం జరిగిందని అందులో భాగంగానే కేంద్ర నిధులతో అంగన్వాడి కేంద్రాల్లో కేంద్ర నిధులు తో ఆర్ వో వాటర్ ప్లాంట్, ఇంకుడు గుంతలు, కేంద్రానికి కావలసిన మెటీరియల్ లను కేంద్ర ప్రభుత్వమే అందజేస్తుందని ఆమె పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామ పెద్దలు ప్రజాప్రతి నిధులు స్కూల్ కమిటీ తో కలిసి సమావేశాన్ని నిర్ణయించడం జరిగిందని, అంగన్వాడి కేంద్రాల్లో సక్షం అంగన్వాడి కేంద్రాలుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని కేంద్ర ప్రభుత్వం నిధులు ఈ అంగన్వాడి కేంద్రాలకు వస్తాయన్నారు సదుపాయా లను కేంద్రప్రభుత్వమే ఈ అంగన్వాడి కేంద్రాలకు కల్పిస్తార న్నారు. ఈ కార్యక్రమంలో, పలుగురాళ్లపల్లె సర్పంచ్ సోమిరెడ్డి పల్లె మరియమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్లు, అంగన్వాడి కార్య కర్తలు గర్భవతులు బాలింతలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రికి చేరిన అధునాతన యంత్రాలు

ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాష

విశాలాంధ్ర - మదనపల్లి : కోత, కుట్లు లేకుండా గర్భ కోశ, జనరల్ ఆపరేషన్ లు చేసే అధునాతన యంత్రాలు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి రావడం ప్రజలు చేసుకున్న అదృష్టమని ఎమ్మెల్యే షాజహాన్ భాష తెలిపారు. జిల్లా ఆసుపత్రికి మంజూరైన రూ. 96 లక్షల విలువైన లాప్రో స్కోపీ, హిస్టరో స్కోపి యంత్రాలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న టెక్నాల జీని అందుకుని వైద్యులు ముందుకుపోవడం గర్వంగా ఉందన్నారు. పేదలకు కార్పొరేట్ తరహా వైద్యాన్ని ఉచితంగా అందివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వైద్యులు అంకితభావం, సేవా భావంతో పని చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్ రాజు, ఆర్ఎంఓ ప్రసాద్ రాజు, ప్రేమ్ నాథ్, ప్రిన్సిపల్ జాముని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో పోటీలకు ఎన్నికైన విద్యార్థులు

విశాలాంధ్ర- పీలేరు : ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాలలో విద్యార్థులు పిడి మురళీధర్ రెడ్డి శిక్షణలో గ్యారం పల్లి లో జరిగిన పోటీలలో పాల్గొని నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారు. రెండో సంవత్సరం చదువుతున సెరికల్చర్ విద్యార్థిని సంధ్య త్రో బాల్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.. రెండవ సంవత్సర విద్యార్థిని టెన్నికాయిట్లో ఏ అరవింద రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఫస్ట్ ఇయర్ చదు వుతున్న కుసుమ, నవ్యతేజలు హ్యాండ్ బాల్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు.ఈ నలుగురు విద్యార్థు లను ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి మరియు అధ్యాపకులు ఆఫీస్ సిబ్బంది తమ యొక్క అభినందనలు తెలియజేశారు. వీరు నేషనల్ స్థాయిలో కూడా ఎంపికయి రాణించాలని అధ్యా పకులు, ప్రిన్సిపాల్,పి డీ మురళి దర్ రెడ్డి కోరుకున్నారు. పిడి వీరికి శిక్షణ అందిస్తున్నారు.. మదనపల్లి ప్రభుత్వ బాలికల జూ నియర్ కళాశాలకు గర్వకారణంగా అధ్యాపకులు పేర్కొన్నారు.

పరిహారం ఇవ్వరు-పరిష్కారం చూపరు

నరకం చూస్తున్న యురేనియం ప్రసరిర ప్రాంత ప్రజలు

విశాలాంధ్ర - వేముల : యురేనియం ప్రాంత ప్రజల సమస్యలు తీరేలా లేవు యురేనియం వ్యర్థాలు నిలువ చేసేందుకు కే కే కొట్టాల గ్రామా సమీపంలో టైలింగ్ పాండ్ ఏర్పాటు చేసారు అయితే యురేనియం వల్ల ఏర్పడే రేడియేషన్, టైలింగ్ పాండ్‌లో నిలువ చేసిన వ్యర్థాలతో యురేనియం పరిసర ప్రాంతాలలో త్రాగు నీరు సాగు నీరు అన్ని కలుషితం అయ్యి పంట పొలాలను బీడులుగా మారినా కూడా యురేనియం సంస్థకి చిమ కుట్టినట్లుగా కుడా లేదు. యురేనియం సంస్థ కనీస వసతులు కుడా కల్పించలేదు కే కే కొట్టాల గ్రామంలో ఉన్న టైలింగ్ పాండ్ వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం అని కేకే కొట్టాల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేకే కొట్టాల లో125 ఇండ్లు ఉన్నాయి500 మంది జనాభా 475 ఎకరాల సాగుభూమి ఉన్నది అని యురేనియం సంస్థ మా గ్రామాన్ని వారు తీసుకుని పరిహారం చెల్లిచి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యల మిద 2016 నుండి పరిష్కారం కోసం ఆందోళనల బాట పట్టినారు ఆందోళనలకు అప్పటిలో యాజ మాన్యం దిగి వచ్చింది సమస్యల పరిష్కారం కోసం అప్పటి సి యండి కేకే కొట్టాల లో పర్యటించి టైలింగ్ పాండ్ వల్ల ఎలాంటి కలుషితం కాలేదు అని నిర్ధా రించారు. అయితే టైలింగ్ పాండ్ వల్ల కొంతమంది వ్యవసాయం చేయకుండా భూములను వదిలేసారు. నిత్యం వ్యర్థాలకు చెందిన పైపులు లికేజి అవ్వడంవల్ల చాల సమస్యలు పడుతున్నారు. టైలింగ్ పాండ్ లో ఉన్న వ్యర్థాలు గాలులు అధికంగా వీచినపుడు పొడి రూపంలో కేకే కొట్టాల గ్రామము అంతా పొడి తో నిండి పోతున్నది కేకే కొట్టాల గ్రామంలో ఇప్పటికే అందరూ అనారోగ్య లతో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యం గా స్త్రీ ల లో గర్భ స్రావం శరీరం మీద గడ్డలు క్యాన్సర్ లాంటి వ్యాదులు అధికం అయ్యాయి. అయినా కుడా యురేనియం సంస్థ లో చలనం లేదు ఇప్పటికి అయినా యురేనియం సంస్థ వారు కేకే కొట్టాల గ్రామని పంట పొలాలను తీసుకుని పరిహారంతో పాటు పునరావాసం కల్పించి అర్హులు అయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నారు. ఎంత పోరాడినా పరిహారం ఇవ్వరు పరిష్కారం చూపరు అని మా గ్రామం స్మశానం కాకముందే యురేనియం సంస్థ వారు చర్యలు చేపట్టాలి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక గ్రామసభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు జరగబోయే గ్రామ సభను విజయవంతం చేయాలని డిఎల్పిఓ పార్వతి తెలిపారు. లక్కిరెడ్డిపల్లి లోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఆమె సెక్రటరీలు, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, ఈఓపిఆర్డి పట్నాయక్ లతో సమావేశం ఏర్పాటు చేసినారు. మంగళవారం ఉదయం జరగబోయే గ్రామ సభను విజయవంతం చేయడానికి మండల అధికారులు అందరూ ముందుండి విజయవంతం చేయాలని సూచించారు. సబ్ కి యోజన సబ్కా వికాస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డిపిఓ ధనలక్ష్మి ఈ ప్రత్యేక సభకు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. మండలం లోని అన్ని గ్రామ పంచా యతీల సెక్రటరీలు సర్పం చులు విద్యార్థిని విద్యార్థుల తొ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి సభను జయప్రదం చేయాలని ఆమె కోరారు. గ్రామపంచాయతీల, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛభారత్,ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం తదితరవిషయాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె సూచించారు.

కూటమి ప్రభుత్వంలోనూ జగన్ చిత్రాలు

- పట్టించుకోని తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - ఖాజీపేట : బిజెపి జనసేన టిడిపి నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వంలోనూ ప్రభుత్వ భవనాల పైన జగన్ చిత్రాలను చూసి ప్రజల ఆశ్చర్యపో తున్నారు. ప్రభుత్వ భవనాలపై జగన్ చిత్రాలను చూసిన తెలుగు తమ్ముళ్లు సైతం పట్టీ పట్టనట్లు వ్యవరిస్తున్నారు. ఖాజీపేట మండలం కూనవారిపల్లి పంచాయతీ పరిధిలో వైకాపా ప్రభుత్వ హాయంలో నిర్మించిన సచివాలయము, రైతు భరోసా, ఆరోగ్య కేంద్రం కార్యాలయాలపై నవరత్నాల పేరుతో జగన్ చిత్రాలనుఏర్పాటు చేశారు. అయితే సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ప్రభుత్వ ఓడిపోయి కూటమి నేతృత్వంలో 161 సీట్లతో ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రభు త్వం ఏర్పా టుచేసి నాలుగు మాసాలు కావస్తున్న కూనవారి పల్లెలో కార్యాల యాలపై మాజీ సీఎం జగన్మో హన్ రెడ్డి చిత్రాలు మాత్రం తొలగిం చలేదు. పార్టీ ఆవిర్భావం నుంచి మేము తెలుగు దేశం పార్టీలో ఉంటున్నాం అంటూ చెప్పుకునే తెలుగుదేశం నాయకులతో పాటు నిత్యం పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళుతున్న తెలుగు తమ్ముళ్లు చూసి కూడా చూడనట్లు వ్యవహరి స్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పేరుతో వృద్ధులకు వికలాంగులకు అందిస్తున్న పెన్షన్ కార్యక్ర మం ప్రచారానికి మాత్రం మేము ముందంటూ ఫోటో లకు ఫోజులిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రభు త్వ కార్యాలయాలపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రాల ను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సబ్సిడీ ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఈ ఏడాది సకాలంలో వర్షాలు సక్రమంగా కురవడం లేదని ఈ మధ్యన కురిసిన వర్షాలకు ప్రభుత్వం సబ్సిడీతో ఉలవలు అందిస్తోందని రైతులు వీటిని సద్వి నియోగం చేసుకోవాలని టిడిపి మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ యనమల మదన్మోహన్ పేర్కొన్నా రు. మంగళవారం లక్కిరెడ్డి పల్లి లోని ఆర్ బి కే లో రైతులకు ఉలవలు పంపిణీ కార్యక్రమం చేశారు. మండలానికి 445 క్వింటాళ్లు మంజూ రు అయ్యా యని ఏవో రమేష్ బాబురావు తెలిపా రు. 10 కిలోల ప్యాకెట్ ఉలవలు 80 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తు దని ప్రతి రైతు సద్వినియోగం చేసు కోవాలన్నారు. పంటలు సాగుచేసిన ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. అం కొరగా పంటలు సాగుచేసిన రైతులు వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నా యని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుం టుందని ప్రతి రైతు ఈక్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, నాయకులు కొండూరు వెంకట రామరాజు, ముక్తార్, అన్సర్, ఏఈఓ లు సాయి, పవన్, రైతులు పాల్గొన్నారు.

ఉమ్మడి కడపజిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-రామాపురం : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం, రామాపురం నందు మంగళవారం ఉమ్మడి కడపజిల్లా అండర్.17 బాలుర బాలికల కబడ్డీ జట్ల ఎంపిక జరిగినట్లు కడపజిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ అరుణకుమారి, అన్నమయ్య జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ వసంతలు తెలిపారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి తో ఆడాలని , ఎంపికలకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు సూచించా రు. ఈ ఎంపికల్లో ఉమ్మడి కడపజిల్లా పరిధిలోని 10 నియోజకవర్గాల నుండి దాదా పు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో ఏపీ ప్రెసిడెంట్స్ అసోసియేషన్ కడపజిల్లా ప్రెసిడెంట్ ప్రవీణ్ కిరణ్, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సాజిత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రకుమార్, అసోసియేషన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు, చీఫ్ పాటర్స్ నరసరాజు, పీడీలు వరదరాజు, రెడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సుండుపల్లె విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - సుండుపల్లె : ఉమ్మడి కడప జిల్లా సాఫ్ట్ బాల్ బేస్ బాల్ జిల్లా జట్టు ఎంపికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మసాపేటలో సోమవారం రాష్ట్ర స్థాయి జట్లకు ఎంపిక అయినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర రాజు తెలిపారు.
అండర్ 17 సాఫ్ట్ బాల్ ఆంజనేయులు,వెంకటేశ్వర్లు,బేబి.
అండర్ 17 బేస్ బాల్ కు ఉదయ్ కిరణ్,భరత్ కుమార్,బేబి అండర్ 14 బేస్ బాల్ కు జి కిరణ్ కుమార్,జి వంశీ,యమ్.సంధ్య , అండర్ 14 సాఫ్ట్ బాల్ కు అభి, జి కిరణ్ కుమార్,పి జేష్ఠ. విద్యార్థులు ఎంపికయ్యారు సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మంచి ప్రదర్శన కనపరిచి జిల్లా జట్టుకు ఎంపిక అయ్యి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు వెళ్ళడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు జయన్న, హర్షం వ్యక్తం చేశారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఆరోగ్యంగా వున్న వారంతా మూడునెలలకోసారి రక్తదానం

విశాలాంధ్ర -కడప : జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.నాగరాజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. రాష్ట్రంలో దాదాపు 30 శాతం మంది గర్భిణీలు తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతున్నారు అని, ఇలాంటి వారికి ప్రసవ సమయంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే రక్తం అందించక తప్పదన్నారు. అదేవిధంగా తలసీమియా వ్యాధితో బాధపడే పిల్లలకు రక్తమార్పిడి తప్పనిసరి, వీరికి మాత్రమే కాకుండా ప్రమాదాలు, శస్త్ర చికిత్సల వల్ల రక్తం కోల్పోయిన వారికి రక్తం అందించాల్సిన అవసరం ఉంటుందనీ, ఒకరు దానం చేసిన రక్తం నుంచి ఎర్ర రక్త కణాలు, ప్లేట్లెట్స్, సిరాస్ తదితరాలుగా విడగొట్టి ఎక్కువ మందికి ఉపయోగపడేలా అందించగల సాంకేతిక పరిజ్ఞానం మనకు అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ఒకసారి దానం చేసిన రక్తం నుంచి నాలుగు దఫాలుగా నలుగురి ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉంది. రక్త దానం చేస్తే ఆరోగ్యం క్షీనిస్తుందనే అపోహాలు తొలగిపోవడంతో ప్రస్తుతం చాలామంది రక్తదానం చేసేందుకు

ముందుకు వస్తున్నారు అని చెప్పారు. కడప జిల్లాలో పదికి పైగా రక్తదాన ఆర్గనైజేషన్లు పనిచేస్తున్నాయి. ఇందులో వేలాది మంది దాతలు వివిధ సందర్భాలలో రక్త దానం చేస్తున్నారు. ఒక్కొక్కరు 20 దఫాలకు పైగా రక్తదానం చేసిన వారు ఉన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వారు ఎస్.కే.ఆర్. అండ్ ఎస్.కే.ఆర్. గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్ నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాలేజీ నందు 13 మంది విద్యార్థినిలు రక్తదానం చేశారు. కడప జిల్లా వ్యాప్తంగా 5 రక్తదన శిబిరాల ద్వారా 175 యూనిట్లు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు, డాక్టర్ రవి బాబు డి ఎల్ ఏ టి ఓ, డాక్టర్ రాజేంద్ర వైద్యాధికారి బ్లడ్ బ్యాంక్, జిజిహెచ్, ఎల్.ఆలీ హైదర్ సిపిఎం సిబ్బంది పాల్గొన్నారు.

పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పెంచాలనుకుంటున్న కరెంటు చార్జీలను ఉపసంహరిచుకోవాలని పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని వైయస్సార్సీపి నాయకులు మాజీ మల్లేశం కంట్రోల్ బోర్డు నంబర్ పాక సురేష్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఇస్తాము అని చెప్పి అధికారం లోకి వచ్చి 100 రోజులు పూర్తి అయినా కూడా వాటిని అమలు పర్చకుండా ఉండడం చాలా బాధాకరం అన్నారు. అధికారం లోకి వస్తే కరెంటు చార్జీ లు పెంచము అని హామీ ఇచ్చి మాట తప్పడం ఎంత వరకు సమంజసం అన్నారు. రాష్ట్రంలో దాదాపుగా 8 వేల కోట్ల రూపాయలు పెంచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం బాధాకరం అన్నారు. అంతే కాకుండా ఈ నెల 5 వ తేదీ వరకు కరెంటు బిల్లులు చెల్లించుటకు టైం ఉన్న కూడా కరెంటు అధికారులు గత 4 రోజుల నుండి ఇండ్ల దగ్గరికి వెళ్లి ఇప్పుడు మీరు బిల్లులు కట్టాలి లేకపోతే కరెంట్ తొలగిస్తాము అని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం మేము త్రివరంగా కండిస్తున్నమన్నారు. కూటమి ప్రభుతము సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలుచేయాలి. అంతే కాకుండా నిత్యావసర సరుకుల ధరలు పైపైకి పెరగడం వలన సామాన్యులు విలవిలఆడుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కందిపప్పు కొండెక్కి కూర్చొంది. కూరగాయల ధరలూ మండిపోతున్నాయి. వంట నూనెల ధరలు సలసలా కాగుతున్నాయి. ఆదాయం కంటే ఖర్చులు అధికమవడం, గతంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు విలవిల్లాడుతున్నారు. కిలో కందిపప్పు ధర డబుల్ సెంచరీ కొట్టేలా కనిపిస్తోంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పరీక్షల్లోజిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ యాజమాన్యంలో తిమ్మసముద్రం పాఠశాలతో పాటు ప్రైవేట్ యాజమాన్యం లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ మొదటి స్థానాన్ని సాధించారు. జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న తెలిపారు అలాగే జిల్లా స్థాయి చెకుముకి పోటీ పరీక్షలకు అర్హత సాధించారు పదవ తరగతి విద్యార్థిని ఎస్.అక్షర అలాగే తొమ్మిదవ తరగతి విద్యార్థి డి సాయి సుమంత్ అలాగే ఎనిమిదవ తరగతి విద్యార్థి సాయి ఆదిత్య జిల్లా స్థాయి కాంపిటీషన్ కి మండల స్థాయి తరపున ఎన్నిక కావడం జరిగినది విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లిటిల్ ఫ్లవర్ పఠశాల కరస్పాండెంట్ రెడ్డిచర్ల నాగేశ్వరరావు అభినందించారు.

వాహనదారులు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దు:సి.ఐ వెంకట కొండరెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: రహదారులపై వాహనాలు అడ్డుగా ఉంచి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని లక్కిరెడ్డిపల్లి సి.ఐ వెంకట కొండారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం గాలివీడులో పర్యటించిన ఆయన బస్టాండ్ నుండి గేటు వరకు రహదారులపై అడ్డుగా వున్న వాహనాలను తొలగింపజేశారు.దుకాణదారులు,నివాసాల ముందు రోడ్డుపై పార్కింగ్ చేసి ప్రమాదాలకు కారకులవ్వరాదన్నారు. పరిమితికి మించి ప్రయాణికులతో ఆటోలు నడపారదన్నారు. అంతేగాక దసరా పర్వదినం సందర్భంగా ఊర్లకు వెళ్లే వారు చోరీలు జరగకుండా ఇళ్లలో విలువైన వస్తువులు,నగదు ఉంచరాదన్నారు.మండలంలో కోడిపందేలు,పేకాట,క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచామన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై అంజిరెడ్డి,పోలీస్ పాల్గొన్నారు.

స్మశాన వాటికను కాపాడాలని తాసిల్దార్‌కు వినతి

విశాలాంధ్ర- సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి స్మశానాన్ని ఆక్రమించి వారి ప్లాట్లల్లోకి రోడ్డును ఏర్పాటు చేసుకునేందుకు కంపచెట్లను తొలగించి వాగులో రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తహసీల్దార్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. దీంతో తాసిల్దార్ రాయచోటి సుండుపల్లె ప్రధాన రహదారి పక్కన తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలోని కాజ్వే దగ్గర సర్వే నెంబర్ 2067 వాగును,సమీపంలో ఉండే ఎగువ గుల్లావాండ్లపల్లి గ్రామస్తులు స్మశాన వాటికను తరతరాలుగా ఉపయోగించుకుంటున్నమని తెలిపారు,ఈ వాగు విస్తీర్ణం 4 ఎకరాల 47 సెంట్లు,ఉన్నట్లు తాసిల్దార్ తెలిపారు. వాగులు వంకలలో కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. మి స్మశాన వాటికను తనకు సమాచారాన్ని తెలియజేయాలని గ్రామస్తులకు తెలిపారు.

రాష్టస్థాయి కబడ్డీ పోటీలకు హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హైస్కూల్ విద్యార్థులు సందీప్,హరికృష్ణలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాలు మోహిద్దీన్ పేర్కొ న్నారు. స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న వీరిరువురు విద్యార్థులు అండర్ 17 విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మంగళవారం రామాపురంలో డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ఈ ఇద్దరు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి ముందంజలో నిలిచారు. రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికవ్వడం పట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గంగరాజు,పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పంట కోత ప్రయోగాలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గోపన పల్లె గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ వేరుశనగ పంటకోత ప్రయోగాలను పరిశీలించారు. మంగళవారం మండలంలో పర్యటించిన ఆయన పంటకోత ప్రయోగాలను తనిఖీ చేసి దిగుబడిని లెక్కింపు ప్రక్రియను జరిపారు.పందికుంట గ్రామంలోని రైతు సేవాకేంద్రం పరిధిలో ఈపంట నమోదు జాబితాలో కొన్ని రికార్డులను పరిశీలించారు.అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీధర్,జేడీఎస్ కార్యాలయ టెక్నికల్ ఏవోలు వెంకటమోహన్,రమేష్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి ప్రతిభా పరీక్షలో రవిచంద్ర విద్యార్థులు ప్రధమస్థానం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన చెకుముకి ట్యాలెంట్ టెస్ట్ లో రవిచంద్ర విద్యార్థులు ఆఫ్తాబ్ (పదవతరగతి), సాదియా తబ్సుమ్(9 వ తరగతి),వర్షిత(8 వ తరగతి) ప్రథమ స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాలు మోహిద్దీన్ మాట్లాడుతూ హేతువాద దృక్పథాన్ని పెంపొందించేవిధంగా పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకు చెకుముకి లాంటి ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శివారెడ్డి,సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అవ్వ తాతలు ముఖంలో చిరునవ్వు

తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు మండల వ్యాప్తంగా అధికారులతో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వును చూస్తున్నామని పింఛనుదారులు స్వయంగా చెప్పడం జరుగుతోందన్నారు, మండలంలోని సోమలరాజుగారిపల్లిలో నాయకులు సచివాలయం సిబ్బంది పెన్షన్ పంపిణీ చేశారు.

పసుపు రైతులకు వ్యవసాయ అధికారిణి సూచనలు

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండలం కూనవారిపల్లి పంచాయతీ పరిధిలోని వ్యవసాయ పొలాలలో మండల వ్యవసాయ అధికారిణి నాగా అర్చన పర్యటించి పసుపు పంట సాగుచేసిన రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పొలం పిలుస్తోంది పేరుతో వ్యవసాయ విస్తరణ కార్యక్రమం చేపట్టింది. మండల వ్యవసాయాధికారి నాగార్చన ఆధ్వర్యంలో మంగళవారం కూనవారిపల్లె పంచాయతీలో రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ నాగార్చన మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాల్లో రైతుల కోసం పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమం ద్వారా రైతులకు పలు సలహాలు సూచనలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బోధిషావలి నేతృత్వంలో ఎఫ్‌పిఓ ఏర్పాటు

విశాలాంధ్ర- పీలేరు : ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణులు బోధిషావలి ఆధ్వర్యంలో పీలేరులో రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్) ఏర్పాటయింది. గత ఎనిమిదేళ్లుగా పీలేరు ప్రాంతంలోని రైతులను ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ చైతన్యవంతుల్ని చేస్తున్న బోధిషావలి, రైతులకు వారి పంటలకు గిట్టుబాటు ధరలు, ఉత్పత్తులకు విలువ పెంచేందుకు స్వయంగా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసినట్లు బోధి షావలి తెలిపారు.ఇప్పటికే తమ స్వచ్ఛంద సేవా సంస్థ "ఆర్ శ్యాట్" ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సులు నిర్వహించడమే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సుమారు 200 మంది రైతుల ద్వారా ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో వివిధ వాణిజ్య పంటలు పండించినట్లు ఆయన తెలిపారు.ఇకపై "నెక్స్ జెన్" పేరుతో రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు పంటలకు విలువ పెంచే కార్యక్రమాలు చేపట్టిన ఉన్నట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు ఆయన జిల్లా ఉద్యాన శాఖ వద్ద తన ఎఫ్‌పీఓను రిజిస్టర్ చేశారు. ఈ మేరకు ఆయనకు జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు మంగళవారం ఎఫ్‌పీఓ రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలం కాకులారం పల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న సుగుణమ్మ ఇంటిపై రెండు నెలల కిందట గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించి ఇంటి చుట్టూ అక్షింతలు చల్లారు ఇది గమనించిన కుటుంబ సభ్యులు కొద్దిరోజుల తర్వాత ఇంటి చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈనెల 19న ఇదే కాలనీకి చెందిన తాటిపత్రి నాగరాజా అనే వ్యక్తి క్షుద్ర పూజలు నిర్వహించి ఇంటి చుట్టూ అక్షింతలు చల్లడాన్ని సీసీ కెమెరాలు నమోదయ్యాయి.ఈ మేరకు సుగుణమ్మ కుటుంబ సభ్యులు పీలేరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో నాగరాజా కుమార్తె అపరంజి తనను సుగుణమ్మ తమ్ముడు సత్యనారాయణ అత్యాచారయత్నం చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేసింది.ఈ క్రమంలో కేసులు పరిశీలనలో ఉండగా ఇరువురిని పీలేరు పోలీస్ స్టేషన్ కు విచారణ కోసం పిలిపించారు. ఈ క్రమంలో సుగుణమ్మ తమకు న్యాయం జరగలేదంటూ పోలీస్ స్టేషన్ లోనే తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఆమెకు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమమని వైద్యులు తెలిపారు.ఇదే విషయమై సిఐయుగంధర్‌ను వివరణ కోరగా ఇరువురి ఫిర్యాదు తీసుకొని పరిశీలిస్తుండగా సంఘటన చోటు చేసుకున్నట్లు వివరించారు.

భారీగా అక్రమ జిలెటిన్ స్టిక్స్ పట్టివేత

విశాలాంధ్ర - వేముల : మండల కేంద్రమైన వి.కొత్తపల్లి గ్రామంలో గత ఆదివారం రాత్రి వీఆర్‌పి నరసింహులు కుటుంబంపై జిలెటిన్ స్టిక్ పేల్చి వీఆర్‌పి నరసింహులను హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ హత్య కోసం వాడిన జిలెటిన్ స్టిక్స్ ఎక్కడి నుంచి వచ్చాయో అని విచారణ చేస్తున్న పోలీసులు మైనింగ్ జరుగుతున్న ప్రాంతాలలో గత రెండు రోజులుగా జల్లెడ పడుతున్న తరుణంలో పోలీసులకూ ఒక గని వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన భారీ ఎత్తున జిలెటిన్ స్టిక్స్, బ్లాస్టింగ్ వాడే పరికరాలను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. అయితే ఈ విషయంపై ఆర్కే వ్యాలీ సీఐ నాగరాజును వివరణ అడగ్గా ఎస్పై మరియు సిబ్బంది మైనింగ్ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారని వారు వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలుపుతామని తెలిపారు.

క్రీడల్లో అట్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అట్లూరు : అట్లూరు మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ ను చాటుతున్నారు విద్యాపరంగా మండల, డివిజన్ జిల్లాస్థాయి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తూ ఇటీవల జిల్లా విద్యాశాఖ నిర్వహించిన విద్యా దర్శిని టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించారు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మూడవ స్థానాన్ని విద్యార్థులు సాధించారు క్రీడలలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి పోటీల లో అండర్ 14, 17 బాలురు, బాలికల కబడ్డీ లో అండర్ 14 అండర్ 17 వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానంతో నిలవడం జరిగింది అలాగే రాష్ట్ర స్థాయి జరిగే క్రీడల ఎంపిక కోసం సోమవారము రాయచోటిలో జరిగిన బేస్బాల్ అండర్ 14, 17 ఎస్టిఎఫ్ జట్ల ఎంపికలలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లకు ఈరి రాంచరణ్ తొమ్మిదవ తరగతి ఎస్ విష్ణువర్ధన్ పదవ తరగతి లు ఎంపికయ్యారు ఈ రాష్ట్ర స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్వర్థరెడ్డి , పిఈటి మాస్టర్ రమేష్ యాదవ్, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు

ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి సుధాకర్,ఉద్యాన పరిశోధన కేంద్రం సైంటిస్ట్ శ్రీధర్,ఉద్యాన శాఖ అధికారి భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం కె బుడుగుంటపల్లి, ఉల్లగట్టుపోడు,విపిఆర్ కండ్రిక తదితర ప్రాంతాలలో ప్రకృతి వ్యవసాయ బృందం అధ్వర్యంలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా క్షేత్రస్థాయిలో పొల్గొని పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఉత్తమమని పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయ బృందం పనితీరును ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో అరటి పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు రైతులు తగిన సూచనలు సలహాలు పాటించాలని కోరారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం సాధించవచ్చన్నారు. రైతులు పాత పద్ధతులకు,రసాయన ఎరువులకు స్వస్తి పలికి ప్రకృతి వ్యవసాయం ద్వారా సేంద్రియ ఎరువులను ఉపయోగించడం వలన భూమికి బలం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విహెచ్ ఎ లు అంజలి, దినేష్, ప్రకృతి వ్యవసాయ బృందం మారె చంగల్ రాయులు, సుబ్బరాయుడు,గోవిందు, ఈశ్వరయ్య, రైతులు తదితరులు పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైవియు ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య తప్పట రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్‌గా తెలుగు విభాగం ప్రొఫెసర్ తప్పెట రామప్రసాద్ రెడ్డిని నియమించారు. మంగళవారం సాయంత్రం విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సి లర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి, తన చాంబరు లో నియామక పత్రం అందజేశారు. ఇదివరకు ఈ స్థానంలో ఉన్న ఆచార్య రఘునాథరెడ్డి రిలీవ్ అయ్యి ప్రధాన ఆచార్యులుగా కొనసాగనున్నారు. ఆచార్య రాంప్రసాద్ రెడ్డి 30 ఏళ్ల సుదీర్ఘమైన బోధన అనుభవం ఉంది. ఈయన పర్యవేక్షణలో ఏడు మంది పరిశోధకులు డాక్టరేట్ అందుకున్నారు. ఈయన రాసిన పరిశోధన పత్రాలు ఆరు అంతర్జాతీయ, 78 జాతీయ స్థాయి జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. మూడు పుస్తకాలు రాశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆరు అవార్డులు అందుకున్నారు. నూతన రిజిస్ట్రార్ కు బోధన, బోధ నేత సిబ్బంది అభినందనలు తెలిపారు.

..రెవిన్యూ కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి) పనులు జరగలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,మండల తాసిల్దార్ కుర్చీతో పాటు రెవెన్యూ సిబ్బంది కుర్చీలు ఖాళీగా దర్శనం ఇవ్వడం పరి పటిగా మారింది, రైతులు, ప్రజలు,విద్యార్థులు,పలు సమస్యల పై పడిగాపులు కాస్తున్నా సంబంధిత అధికారులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండల ప్రజలు వాపోతున్నారు, సమస్యలతో వచ్చే ప్రజలకు భరోసా ఇచ్చే అధికారులు లేకపోవడంతో వెనుదిరుగు తున్నారు,మరికొంత మంది భూ సమస్యలు మోటేషన్,ఆన్లైన్లు పరిస్థితి అయితే తాసిల్దార్ ఉన్న లేకున్నా ఒకటే అన్నట్లు చెబుతున్నారు,కాళ్లు అరిగేలా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేదని అసహనాన్ని వ్యక్తం చేస్తు న్నారు, సంబంధిత అధికారులు స్పందించి అధికారులు సమయపాలన పాటించి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వాపోతున్నారు, తహసిల్దార్ దైవాధీనం వివరణ అడగగా చరవాణి ద్వారా కోరగా సాయంకాలం 3:30 గంటలకు వస్తానని ఏదైనా విషయం ఉంటే చరవాణి ద్వారా సంప్రదించమన్నారు.

ప్రేమాలయంను సందర్శించిన జడ్జి

విశాలాంధ్ర- రామాపురం : మండల పరిధిలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంను లక్కిరెడ్డిపల్లి జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఫైజున్నిసా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వాతావ రణం పరిస్థితులు వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు నాణ్యమైన భోజనం అందిస్తు న్నారా లేదా అని ప్రేమాలయం మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు. వృద్ధులను ప్రేమానురాగాలతో చూసుకోవాలని అక్కడ పని చేస్తున్న వారికి సూచించారు. జడ్జి వెంట లాయర్లు రామపురం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారుతోపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి) నుంచి తిరిగి ప్రయాణికులతో మదనపల్లికి గుర్రంకొండ మీదుగా వస్తున్న సమయంలో మార్గమధ్యంలోని తంబళ్లపల్లె నియోజకవర్గం, కురబలకోట మండలంలోని అంగళ్లు సమీపాన ఉన్న సర్కారు తోపు వద్ద ఆర్టీసీ బస్సు- లారీ ఎదురెదురు ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో ఆర్టీసీ బస్సులోని డ్రైవర్, కండక్టర్ లు సహా 40మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ క్షతగాత్రులను 108 పైలెట్ సూరి, ఈఎంటి సుబ్రహ్మణ్యం లు హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరి కొందరిని ప్రైవేటు ఆటోలు, కార్లలో స్థానిక జిల్లా ఆసుపత్రితో పాటు స్థానికంగా ఉండే ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. గాయపడ్డ వారికి ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అయితే వారిలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న మదనపల్లి మండలం, సిటిఎం గ్రామం, రెడ్డివారిపల్లెకు చెందిన రైతు సి. వెంకటసుబ్బయ్య (56), ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ రామకృష్ణ (58), గుర్రంకొండ మండలం, నడిం కండ్రిగ కు చెందిన రైతు గిరిబాబు (46)ల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరు, తిరుపతిలకు ప్రైవేట్ అంబులెన్స్ లలో తరలించారు. 33 మంది బాధితులను జిల్లా ఆస్పత్రిలోని ఐసియు, స్పెషల్ వార్డులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే, డి.ఎస్.పి : సర్కారు తోపు తోపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులను మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, ఎమ్మెల్యే షాజహాన్ భాష, డీఎస్పి కొండయ్య నాయుడు, ఎస్పై దిలీప్ కుమార్ తదితరులు పరామర్శించి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎమ్మెస్ రాజు, ఆర్ఎంఓ ప్రసాద్ రాజు లతో మాట్లాడి గాయపడ్డ వారికి దగ్గరుండి మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చూడాలని ఆదేశించారు. ఎవరు అధైర్య పడవద్దని ఎంత ఖర్చైనా పర్వాలేదు భరించి మెరుగైన వైద్య సేవలు అందించి అందరూ త్వరగా కోలుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే షాజహాన్ భాష, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లు ధైర్యం చెప్పారు. ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ కండక్టర్లతో పాటు, మరి కొంత మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉండని వారిని దగ్గరుండి తిరుపతి బెంగళూరుకి రిఫర్ చేయించారు. ఘటన స్థలాన్ని ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్తనాదాలతో అట్టుడికిన ఆసుపత్రి: మదనపల్లి జిల్లా ఆసుపత్రికి క్షతగాత్రులను తీసుకురావడంతో బాధితుల ఆర్తనాదాలు, బంధువులు, కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. మంచాలపై పడుకుని రక్త గాయాలతో ఉన్న ఆత్మీయులను పలకరించి ఎలా జరిగింది నాయనా...! ఏం కాలేదు కదా అంటూ ఓదార్చి గుండెలకు హత్తుకోవడం చూపరులను కలచి వేసింది.

అతివేగమే ప్రమాదానికి కారణమా: డివైడర్ వద్ద క్రాస్ చేస్తున్న లారీని వేగంగా వచ్చిన బస్సు దాటుకునే సమయంలో కంట్రోల్ తప్పిన బస్సు లారీని ఢీ కొట్టింది. దీంతో 40 మంది ప్రయాణీకులు గాయపడాల్సిన పరిస్థితి వచ్చింది.

బస్సులో ఇరుక్కున్న డ్రైవర్ని జెసిబి తో వెలికి తీసిన స్థానికులు: లారీ బస్సు ఎదురెదురు ఢీకొన్న ఘటనలో బస్సు డ్రైవర్ స్టీరింగ్ మధ్యలో ఇరుక్కుపోయాడు. అతన్ని బయటకు తీయడానికి స్థానికులు నానా తంటాలు పడ్డారు. చివరికి స్థానికంగా ఉన్న జెసిబి సాయంతో డ్రైవర్ ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. స్థానికులు స్పందించి క్షతగాత్రులను ప్రైవేటు ఆటోలు, 108 వాహనాలలో తరలించేందుకు సహకరించి ప్రాణాపాయం తప్పేలా చేశారు.

బస్సు డ్రైవర్ పై కేసు నమోదు : ప్రయాణీకులతో వెళుతున్న బస్సును నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ తెలిపారు. క్షతగాత్రులను అన్ని రకాలుగా ఆదుకుని మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. అందరూ కోలుకునే వరకూ ప్రభుత్వమే వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు.

ఓటర్ల సవరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: ఓటర్ల సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ విజయవాడలోని తన కార్యాలయం నుంచి ఓటర్ల సవరణ ప్రక్రియ - 2025, ప్రతి ఇంటికి వెళ్లి చేసే సర్వే ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలలో మార్పులు చేర్పులు, స్వీప్ కార్యక్రమాలు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, అన్నమయ్య జిల్లాలో ఇంటింటికి వెళ్లి చేసే సర్వే ప్రక్రియ 99.59శాతం పూర్తయిందని, వివిధ ఫారముల క్లియరెన్స్ పెండింగ్ కొంత ఉందని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించా మని, స్వీప్ కార్యక్రమాల కొరకు నోడల్ అధికారిని ఏర్పాటు చేసినట్లుగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఆయనకు తెలిపారు. అనంతరం ఎలక్షన్స్ సెల్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫారంలు, తదితర పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్, ఎలక్షన్ సెల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. పులివెందుల పట్టణంలోని ఆయన స్వగృహంలో మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వ అధికారం చేపట్టిన వంద రోజుల పాలనలో అనేక సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. అందుకే చంద్రబాబు వందరోజుల పాలనకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుండటం చూసి ఓర్వలేకనే ప్రతిపక్షపార్టీ విమర్శలకు దిగుతోందన్నారు. అయినా ప్రతిపక్షపార్టీ విమర్శలను పట్టించుకునే ప్రజలు లేరన్నారు. సూపర్‌సిక్స్ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేశామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీస్తే వాటిని పరిష్కారం చేందుకు కృషి చేస్తానని రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

ప్రజలపై విద్యుత్ చార్జీల మోత

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రజలపై 8100కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలను మోపేందుకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందని మాజీ ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్ రెడ్డి అన్నారు. వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100రోజులలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు ప్రజలకు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. తల్లికి వందనం లేదు రైతులకు రూ.20వేలు ఇచ్చేది లేదు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెరిగాయి, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి అన్నారు. ప్రజలు కూడ జగనన్నా ప్రభుత్వానికి, చంద్రబాబు ప్రభుత్వానికి వ్యత్యాసం గమనించాలన్నారు. విద్యుత్ చార్జీలు యూనిట్ మీద 4.19 పైసలు పెంచారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ లక్ష్మిదేవి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడంలో టీడీపీకే సాధ్యం

విశాలాంధ్ర-సిద్ధవటం : పేదలను ఆదుకోవడంలో నారావారి కుటుంబానికి సాధ్యమని చెప్పిన వాగ్దానం ప్రకారం రాష్ట్ర ఖజానా లోటు ఉన్నా కూడా పెన్షన్ రెట్టింపు చేసిన ఘనత మా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి సాధ్యపడుతుందని మంగళవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి నరసింహారెడ్డి మాచుపల్లి గ్రామంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిరంతరం కృషి చేస్తుందని మహిళలకు నెలకు1500 రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాబోయే రోజుల్లో వృద్ధులకు వికలాంగులకు అర్హులైన వారికి దశలవారీగా రెట్టింపు అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డులో కల్తీ కేవలం రాజకీయమే

ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి పవిత్ర ప్రసాదమైన తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడం కేవలం రాజకీయ కుట్రేనని జమ్మలమడుగు ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాల రాజకీయ అనుభవం మరియు 4 సార్లు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన చంద్రబాబు నాయుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని ఇది చాలా బాధాకరమైన విషయమని రామసుబ్బా రెడ్డి తెలిపారు. ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డులో పంది కొవ్వు, వెజిటబుల్ నూనెలు కలిపి తయారుచేస్తున్నారని చెప్పడం వల్ల ప్రపంచంలో ఉండే వెంకటేశ్వర స్వామి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇది కేవలం రాజకీయ కుట్ర మాత్రమే అని, ఇందులో ఏమాత్రం నిజం లేదన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పవిత్ర తిరుమల లడ్డు వివాదం పై చేసిన వ్యాఖ్యలు చంద్రబాబు నాయుడు వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏదైనా మాట చెప్పేటప్పటికి ఒకటికి 10 సార్లు విచారించాలని ఎంతో పవిత్రత కలిగిన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డులో కల్తీ జరిగిందని చెబితే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ సీనియర్ నాయకులు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుందిలో పాల్గొన్న అధికారులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మిట్టమానుపల్లి పప్పనపల్లి, గ్రామాలలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్ హార్టికల్చర్ యూనివర్సిటీ నుండి శాస్త్రవేత్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో వివిధ పంటల్లో ఉన్నటువంటి పురుగు మరియు తెగుళ్లకు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పీ ప్రసన్న ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ యూనివర్సిటీ నుండి కెవికె వనిపెంట గుర్రప్ప సెరి కల్చర్ సిద్ధారెడ్డి మైక్రో ఇరిగేషన్ షర్మిల ఎ ఏ ఏ మరియు రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: పరిశుభ్రత కోసం స్వచ్ఛత ను మన జీవన ఇధానంగా మార్చుకోవాలని ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ మాధవ అన్నారు. స్థానిక ఫుడ్‌టెక్నాలజీ కళాశాలలో చేపట్టి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమని తాము శుభ్రంగా ఉంచుకొని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా గత రెండు వారాలుగా చేసిన మంచి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లగలరని అన్నారు. గత రెండు వారాలుగా చేసిన మంచి కార్యక్రమాలు గుర్తుచేసుకుంటూ విద్యార్థి వాలంటీర్లు తమ అనుభవాలు ముగింపు కార్యక్రమంలో పంచుకున్నారు. చివరి రోజు కార్యక్రమాలలో భాగంగా 'పరిశుభ్రత' కార్యక్రమం మరియు 'ర్యాలీ'లో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ గారు, జాతీయ సేవా పథకము అధికారులు డాక్టర్ జయమ్మ మరియు డాక్టర్ నివేదిత విద్యార్థి వాలంటీర్లతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవా సమితి తరపున ఎమ్. రాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు, కళాశాల ఆవరణలో వ్యర్థాలు, కలుపు మొక్కలు తొలగించి శుభ్రం చేసి అనంతరం జాతీయ సేవాపథకం, స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి మరియు పీ.డి. డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు మాంసపు విక్రయాలు బంద్: కమిషనర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : నేడు గాంధీ జయంతి సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని మాంసపు విక్రయదారులు, మాంసాహార పదార్థాలు విక్రయించే హోటల్లు, రెస్టారెంట్లు మొదలగు యజమానులు మాంసాహారాన్ని విక్రయించరాదని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా జమ్మలమడుగు పట్టణం నందు గొర్రె, మేక ,పొట్టేలు, కోడి, చేప మరియు ఇతర జీవరాశులను జంతువుల చేయరాదన్నారు. అలాగే అన్ని రకాల జంతువు మాంసాలను అమ్మ రాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శాఖ పరమైన మరియు పోలీస్ శాఖ వారిచే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కుంటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ

విశాలాంధ్ర-రామాపురం : మండలం హసనాపురం గ్రామ పరిధిలోని కబ్జాకు గురైన కసిరెడ్డి కుంటను మంగళవారం సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప చిత్తూరు జాతీయ రహదారి పక్కన ఉన్న 1062,1063 సర్వే నెంబర్లు గల కసిరెడ్డి కుంట విస్తీర్ణం 9 ఎకరాల 70 సెంట్లు చెరువు తొట్టిగా ఉన్న కుంటను భూ కబ్జాదారులు రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు కసిరెడ్డి కుంటను పూర్తిగా కబ్జా చేసి అందులోనే మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలకు సొమ్ము చేసుకుంటు న్నారు ఇప్పటికే దాదాపు జాతీయ రహదారి పక్కన ఉన్న కుంటలు చెరువులన్నీ కబ్జా చేసి పంట పొలాలు గా మార్చుకుంటున్నారు భూ కబ్జా దారుల నుండి చెరువులను కుంటలను కాపా డాలని లేని పక్షములు భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జగన్ ఆంజనేయులు బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి అడుగుల మహాత్మా గాంధీ చిత్రపటం

విశాలాంధ్ర-రామాపురం : గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్ట్ మాస్టర్ ఆనంద్ రాజు వెయ్యి అడుగుల మహాత్మా గాంధీ చిత్ర పటాన్ని తయారు చేశారు. ప్రపంచం లో వెయ్యి అడుగుల మహాత్మా గాంధీ చిత్రపటాన్ని వేయడం ప్రపంచ రికార్డు సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.